


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి: 12 | సంచిక : 24 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వేలా: రూ.01 | బుధవారం 26 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్






# ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు**

**సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక**

**ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):

కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్ట నున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు.

మిగతా 2 లో

# ఒకే దేశం-ఒకే ఎన్నిక..

## జేపీసీ గడువు పొడిగింపు..!

ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి



బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు




తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.

# ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

**50లక్షలు మంజూరు చేసిన భట్టి**

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



మిగతా 2 లో



# బట్టలు విప్పుడు.. కత్తులు దూసుడు



**అసెంబ్లీ సమావేశాలపై మల్లారెడ్డి వ్యాఖ్యలు**

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం ఆయన నైజాం. ఆయన పలు విచిత్రంగా స్టేజీలమీద, విలేకరుల సమావేశాల్లో పలు కామెంట్లు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలమీద మంగళవారం కామెంట్ చేశారు. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు.

మిగతా 2 లో



# పిఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ

**ఇప్పటికే రూ.416 కోట్లు రికవరీ చేశాం**

**లోక్‌సబకు వెల్లడించిన మంత్రి చౌహాన్**

న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

మిగతా 2 లో

# కొత్త మద్యం పాలసీనూ వాడీవేడీ చర్చ

**బెల్టు తీయాలన్న వేముల ప్రశాంత్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది.



మిగతా 2 లో

# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

- ఆత్మహత్య చేసుకున్న యువకుడు
- ఆత్మహత్య పరిష్కారం కాదన్న సజ్జన్నార్

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు



తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

# బట్టలు విప్పుడు.. కత్తులు దూసుడు

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం ఆయన నైజాం. ఆయన పలు విచిత్రంగా స్టేజీలమీద, విలేకరుల సమావేశాల్లో పలు కామెంట్లు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలమీద మంగళవారం కామెంట్ చేశారు. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి. ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. మంగళవారం అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. దీంతో వీరిద్దరి పలుకరింపులు ఆసక్తిగా మారాయి.

**స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు బాధ కలిగించాయి : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుందని తెలిపారు. నిన్న మీరు చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చానన్నారు. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారన్నారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు. తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదని.. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతానని తెలిపారు. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయని ఆవేదన వ్యక్తంచేశారు. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపులా నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నదన్నారు. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదని తెలిపారు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

**ఓయూ ఆంక్షలపై చర్చించండి.. బీఆర్ఎస్ వాయిదా తీర్మానం**

ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శికి వాయిదా తీర్మానం అందించింది. ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై ఈ నెల 15న నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఉస్మానియాపై ఇలాంటి నిషేధాజ్ఞలు విధించడం విపరిణామమే. వర్సిటీ అధికారుల ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు మండిపడుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, దాని విభాగాలు, కళాశాలలు, కేంద్రాలు, పరిపాలనా భవనాల్లో ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి ఈ సర్క్యులర్ జారీ చేశారు. నిరసనలు యూనివర్సిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు పరిపాలన, విద్యా పురోగతిని జాప్యంచేసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భద్రతా సమస్యలు సైతం తలెత్తాయని తెలిపారు. వర్సిటీ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిరోధించడం, వర్సిటీ ఉద్యోగులు, అధికారులపై అభ్యంతరకరమైన భాషను వినియోగిస్తూ దూషించడాన్ని సంపూర్ణంగా నిషేధించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# కొత్త మద్యం పాలసీనూ వాడీవేడీ చర్చ

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు.?రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్ అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు- ఉందని సె-టైర్ వేశారు. బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎ-క్సై-÷-సజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేష్రన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్ బాబు తెలిపారు.

# మొత్తం 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):

ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జీడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

మొదటి పేజీ తరువాయి

# పిఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ

ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు అనర్హులు. అయితే దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేష్రన్ పక్రియ నిరంతరం కొనసాగు తుందని, పీఎం-కిసాన్ అన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. దీనిని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్నది. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు-శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు- రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో గుర్తించిన అనర్హుల పేర్లను బట్టి వారి నుంచి రికవరీ చేస్తున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

## తప్పుడు లెక్కలపై నిలదీత

హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

మొదటి పేజీ తరువాయి

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ీ%జ%, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ీ%జ%, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

మొదటి పేజీ తరువాయి

# ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

మొదటి పేజీ తరువాయి

# ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్ కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే.. సర్వం కోల్పోయినట్లు- కాదు కదా. అమూల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటు-ందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!?.. బలవన్మరణం వద్దు.. బతికి సాధించడమే ముద్దు' అని యువతకు సూచించారు.

# స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో రక్త పరీక్షల శిబిరం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ సెక్రెటరీ ఎస్.సిద్ధయ్య ఆదేశాల మేరకు ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా రక్త పరీక్షలుచేయించుకున్నారు. రక్త పరీక్షలలో ఏమైనా సుఖ వ్యాధుల లాంటి ఇబ్బందులు ఉంటే మాత్రలను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే తమ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించిన స్నేహ సొసైటీ వారికి గ్రామస్తులు, గ్రామ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ సిబ్బంది డి రజిత అవుట్ రిచ్ వర్కర్ ఎం రాజదీప అవుట్ రిచ్ వర్కర్ బి మాధవి పె ఎం కవిత పే వి శ్రీరంజని పె తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రిపర్ పట్టివేత

## ట్రిపర్ పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ యాదగిరి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

కృష్ణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మరియు స్టాప్ మంగళవారం రాత్రి తెల్లవారు జామున అందాజు 5గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా టై రోడ్డు నుండి చేగుంట వైపు వెళుతున్న ట్రిపర్ నెంబర్ కెఏ36బి7677 ను అనుమానం వచ్చి ఆపి చూడగా ఆ ట్రిపర్లో ఇసుక ఉంది. అట్టి ట్రిప్పర్ డ్రైవర్ కమ్యూని తోటప్ప తండ్రి వెంకటరెడ్డి ను ఇసుక అనుమతి పత్రాలు ఇవ్వమని అడుగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేవని డ్రైవర్ చెప్పగా దొంగతనంగా తీసుకెళ్తున్నావని తెలిసి అట్టి టిప్పర్ను పోలీస్ స్టేషన్కు తరలించాడు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రిప్పర్ మరియు డ్రైవర్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ చేస్తున్నానని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.




# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని యెంగంటి ప్రవీణ్ గౌడ్ జూనియర్ లెక్చరర్ గా, బూస మారుతి,దశేర్ల రమలత ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడానికి అభినందిస్తూ వందేమాతరం సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, సెరియాల జగన్, అంబటి నవీన్, ఆరెపల్లి రాజేశ్వర్, విజయ్ కుమార్ రాము, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, మధు,కాల రవి, అంబటి కిషన్, సంతోష్, సల్ల నర్సయ్య యువకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# మైనార్టీ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు-తహసీల్దార్ వెంకటేష్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ..**

**నారాయణ పేట జిల్లా**

మండలంలోని మైనార్టీ ముస్లిం సోదరులకు బుధవారం మక్తల్ లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి మండలంలోని మైనార్టీ ముస్లిం సోదరులు అందరూ తప్పకుండా ఈ విందుకు హాజరు కావాలని కోరారు



# పూజలో హారతి ఎందుకు ఇస్తారు

భగవంతుని ప్రార్థన, పూజ లేదా భజన చివర్లో లేక గౌరవ నీయులైన అతిథిని లేక మహాత్ముడిని ఆహ్వానించేటప్పుడు హారతి ఇస్తాము. ఇదెప్పుడూ ఘంటా నాదం తోను కొన్ని సమయ ములలో పాటలు ఇతర సంగీత వాయి ద్యాల తోను, మరియు చప్పట్ల తోను కలిసి ఉంటుంది. ఇది పదహారు అంచెలుగా చేసే షోడ శోపచార పూజా కార్య క్రమములోని ఒక భాగము. ఇది శుభసూచకమైన మంగళ నీరాజనముగా సూచింప బడు తుంది. భగవంతుని రూపాన్ని ప్రకా శింప చేయడానికి మనము కుడిచేతిలో వెలుగుతున్న దీపాన్ని పట్టుకొని వలయాకార దిశలో హారతి ఇచ్చేట ప్పుడు దీపపు వెలుగులో ప్రకా శించే భగవంతుని సుందర రూపాన్ని ప్రతిభాగము విడిగాను మరియు పూర్తి రూపము శ్రద్ధగా గమనిస్తూ మనసులో గానీ పైకి గట్టిగా గానీ స్తోత్రాలు చదవడము చేస్తాము. ఆ సమయంలో మన ప్రార్థనలో తపన మరియు భగవంతుని రూపములో ప్రత్యేకమైన సౌందర్యము మనకు అనుభవ మవుతుంది. చివరలో ఆ వెలుగు పై మన చేతులనుంచి తరువాత నెమ్మదిగా మన కళ్ళకు తల పైభాగానికి అద్దుకొంటాము. మనము చిన్నప్పటి నుంచీ ఈ ప్రక్రియను చూస్తున్నాము. అందులో పాల్గొంటున్నాము. మనము హారతి ఎందుకు ఇస్తామో తెలుసు కుందాము. ఇష్ట పూర్వకముగా భగ వంతుడిని పూజించినప్పుడు, అభిషేకం చేసినప్పుడు, అలంకరించి నప్పుడు, ఫలములు మరియు మధుర పదార్థములతో నివేదించి నప్పుడు వైభవోపేతమైన ఆయన సుందర రూపాన్ని చూడ గలము. దీపపు వెలుగుచే ప్రకాశ వంతము గా కనపడుతున్న భగవంతుని ప్రతి భాగము మీద మనస్సు సంధించబడి అతని రమ్యమైన రూపముపై మనసు మెలకువతో నిశ్శబ్ద ధ్యానం చేస్తుంది. గానం చెయ్యడం చప్పట్లు చరచడం, గంట వాయించడం మొదలైనవన్నీ భగ వంతుని దర్శనముతో కల్గిన సంతో షాన్ని మరియు శుభ సూచకాన్ని తెలుపుతాయి. హారతి సాధారణంగా కర్పూరంతో ఇవ్వ బడుతుంది. కర్పూరాన్ని వెలిగించి నపుడు ఏ మాత్రము చాయలు మిగల్చకుండా తనకు తాను పూర్తిగా కాలిపోతుంది. కర్పూరం మన అంతర్గత ప్రవృత్తులకు (వాసనలు) ప్రతీక. జ్ఞానమనే అగ్నిచేత వెలిగించ బడినప్పుడు ఏదైతే భగవం తుడిని ప్రకాశింప చేస్తుందో ఆ జ్ఞానాగ్నే మన వాసనలు పూర్తిగా దగ్ధము చేసి భగవంతుడి నుంచి దూరము చేసే అహం కారాన్ని నిర్మూలిస్తుంది. కర్పూరము వెలుగుతున్నప్పుడు భగవం తుని విభూతిని శోభను తెలుప డానికి అది తనను తాను ఆహుతి చేసుకొంటూ కూడా చక్కని సువాసనని వెలువ రిస్తుంది. మన ఆధ్యాత్మిక పురోభి వృద్ధిలో మనము మన గురువునీ సంఘాన్నీ సేవించుకుంటూ అందరికి 'ప్రేమ' అనే 'సుగంధాన్ని' వ్యాపింప చేయడానికి మనస్ఫూర్తిగా మనలని మనము అర్పించుకోవాలి. తరచూ మనము ప్రకాశింపచేసే భగవంతుణ్ణి చూడడానికి చాలాసేపు వేచి ఉంటాము. కానీ మనలోపల చూసుకోవడానికా అన్నట్లు హారతి ఇచ్చే అసలు సమ యానికి అయాచితంగా కళ్ళు మూత పడతాయి. మన దేహము దేవుని ఆలయమనీ, లోపల దివ్యత్వాన్ని కలిగి ఉన్నామని ఈ విధంగా కళ్ళు మూయడం సూచిస్తుంది. పూజారి హారతి వెలుగులో భగవంతుడిని స్పష్టంగా చూపించినట్లు గానే, గురువు గారు



కూడా జ్ఞానమనే వెలుగు సహాయముతో ప్రతి ఒక్కరికి లోనున్న దివ్యత్వాన్ని స్పష్టంగా తెలియపరుస్తారు. హారతి చివరిలో దానిపై చేతులుంచి తరువాత కళ్ళకి, తలపైభాగానికి అద్దుకోవడ మంటే అర్థము - భగవంతుడిని ప్రకాశింపజేసిన ఈ వెలుగు నా దృష్టిని వెలిగించుగాక! నా దృష్టి పవిత్రమగు గాక నా ఆలోచనలు ఉన్నతముగాను మంచివి గాను ఉండుగాక! అని ప్రార్థించడం.హారతికి వేదాన్తపరమైన అర్థము సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు విద్యుత్ మరియు అగ్ని - ఇవి వెలుగుకి సహజమైన మూల కారణములు. సృష్టిలోని అద్భుతమైన అపూర్వమైన వాటన్నింటికి భగవంతుడు ఆధారము. ఆయన కారణముగానే మిగిలినవి ఏవైనా ఉండటమూ మరియు ప్రకాశించడమూ జరుగుతుంది. హారతి వెలుగులో భగవంతుడిని ప్రకాశింప చేసినప్పుడు మన దృష్టిని అన్ని వెలుగులకు మూల కారణము మరియు జ్ఞానాన్ని జీవితాన్ని సూచించే పరమాత్మ వైపు మళ్లిస్తాము. సూర్యుడు బుద్ధికి, చంద్రుడు మనసుకి, అగ్ని వాక్కుకీ అధిదేవతలు. భగవంతుడు వీటన్నింటిని వెలిగించే అత్యున్నతమైన చైతన్యము. అతను లేకుండా బుద్ధి ఆలోచించలేదు. మనసు భావింపలేదు. నాలుక మాట్లాడ లేదు. మనసు బుద్ధి మరియు వాక్కులకీ వెనుక ఉన్నదీ భగవంతుడే. ఈ పరిమితమైన ఉపకరణాలు ఆ అపరిమితమైన భగవంతుడిని ఏ విధముగా ప్రకాశింపజేయగలవు. అందుకే హారతి ఇచ్చేటప్పుడు మనము ఈ క్రింది విధముగా స్తుతిస్తాము.

**తత్ర సూర్యోభాతి న చంద్ర తారకం**
**నేమా విద్యుతో భాంతి కుతో యమగ్నిః**
**తమేవ భాంత మనుభాతి సర్వం**
**తస్యభాసా సర్వమిదం విభాతి**

సూర్యుడు ప్రకాశించని చోట, చంద్రుడు, నక్షత్రాలు, విద్యుత్ ప్రకాశించని చోట, ఆయన ఉన్నాడు. మరి ఈ చిన్ని జ్యోతి (నా చేతిలో ఉన్న) ఏమి చేయగలదు? ప్రతిదీ అతని వలననే ప్రకాశిస్తాయి. అతని వెలుగు వలన మాత్రమే మనమంతా ప్రకాశింప బడుతున్నాము.

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9848445134.**

# పంట మార్పిడితో రైతులకు అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**
**అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత రైతులు తరచూ ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడికి శ్రీకారం చుట్టినట్టు అయితే సాగుచేసే పొలం సారవంతం తో పాటు రైతులకు అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు, మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సదస్సులో కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు ఎన్నో లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు, తరచు ఒకే పంటను వేసుకోకుండా పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ ఫామ్ పంటను పండించినట్లయితే అధిక దిగుబడి, రవాణా ఖర్చులు సైతం కంపెనీ వాళ్లే భరిస్తారని అన్నారు, మరో 10 ఏళ్ల వరకు ఈ పంటకు మంచి డిమాండ్, మంచి ధర



ఉంటుందని ఆయన అన్నారు, ప్రస్తుతం వనపర్తి జిల్లాలో 5500 ఆయిల్ ఫామ్ ఎకరాల్లో పంట సాగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు, ఈ పంట కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిందని ఈ పంటకు చీడపురుగుల బాధలు ఉండవని, మెయింటెనెన్స్ కూడా తక్కువగా ఉంటుందని ఆయన అన్నారు, ఎవరైనా రైతులు కొత్తగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలనుకుంటే అలాంటి రైతులకు అవగాహన కోసం ప్రభుత్వం తరపున ఇతర ప్రాంతాల వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్తామని ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పంట వేసి ప్రస్తుతం లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర రెడ్డి ,వెంకట్ రెడ్డి అనే రైతులను తమ అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు, ఈ సందర్భంగా ఆ రైతులను కలెక్టర్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, తహసిల్దార్ రవికుమార్, ఏవో అరవింద్ తో అధికారులు పాల్గొన్నారు.

# గొర్రెల దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్. రిమాండ్ తరలింపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**
**అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మద్యం కు బానిసలై, విలాసవంతంగా గడపడానికి డబ్బులు అవసరమై గొర్రెలను దొంగతనం చేసి అడ్డంగా దొరికిపోయిన సంఘటన వనపర్తి జిల్లా, అమరచింత మండలం, చింతరెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసు కుంది, ఈ సంఘటన సంబంధించి పూర్వపరాలు మంగళవారం రాత్రి అమరచింత పోలీస్ స్టేషన్లో సిఐ శివకుమార్ , ఎస్సై సురేష్ లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు, చింతరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కురువ నాగరాజు గ్రామ శివారులోని అంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న సురేష్ పొలంలో మర్చి 22వ తేదీన గొర్రెల మందను ఆపుకున్నాడు, 23వ తేదీ గొర్రెల మందలో నుంచి 13 గొర్రెలు లేకపోవడంతో అనుమానం ఇచ్చిన నాగరాజు చుట్టు పక్కల వాళ్లకు, పక్క ఊర్లో దొంగతనమైన గొర్రెల కోసం అన్వేషించిన లాభం లేకపోయింది దీంతో 24వ తేదీ సోమవారం



అమరచింత పోలీస్ స్టేషన్లో నాగరాజు దొంగతనంపై ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ ప్రారంభించారు, మొదట పొలం యజమాని సురేష్ పై అనుమానం వచ్చి పోలీసులు విచారిం చగా గొర్రెలు దొంగలించినట్టు నిర్ధారించారు ఇందులో నర్వ, అమరచింత మండలాలకు చెందిన సురేష్, గోవిందు, మల్లేష్, భీమన్న కలిసి దొంగలించినట్టు నిర్ధారించగా దొంగలించిన 13 గొర్రెలను బులోరా వాహనం లో కోస్గి సంతలో గొర్రెలను విక్రయించగా దీని ద్వారా వచ్చిన 90000 రూపాయలను నలుగురు పంచుకున్నట్లు సిఐ తెలిపారు. నలుగురు దొంగలను అదుపులో తీసుకొని 90,000 వేల రూపాయలను రికవరీ చేసి, బులోరా వాహనాన్ని స్వాధీన పరుచుకొని కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

# కానరాని ఆర్థిక పునరుత్తేజం !

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరంగం గాడిన పడదు.

# చలివేంద్రం ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

**సమయజ్యోతి దుందిగల్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన చలివేంద్రంని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ రంగయ్య కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఎండ కాలంలో దాహార్తిలో ఉన్న ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగమని చలివేంద్రం ఏర్పాటు చేసిన వారిని చేసిన ఆయన అభినందించారు.



# దక్షిణాదిలో డీలిమిటేషన్ కాక

## హుటాహుటిని ఢిల్లీకి పళనిస్వామి

**చెన్నై,మార్చి25(సమయజ్యోతి):**

దక్షిణాదిలో డీలిమిటేషన్ వ్యవహారం కాకరేపుతున్న తరుణంలో అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి, మాజీ సిఎం పళని స్వామి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో కేంద్రంపై పోరాటానికి దిగారు. ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో డీఎంకే సభ్యులు పోరాటం చేస్తున్నారు. ఇటీవల చెన్నై వేదికగా దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రులు, డిప్యూటీ– సీఎంలు హాజరై తమ గళాన్ని తెలియజేశారు. డీలిమిటేషన్‌తో ఏర్పడే విపత్తును గురించి ప్రస్తావించారు. తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదిలా ఉంటే డీలిమిటేషన్‌పై ఉద్యమం ఉధృతం అవుతున్న వేళ బీజేపీ అధిష్టానం అప్రమత్తం అయింది. తమిళనాడు అన్నాడీఎంకే ప్రధాని కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళినిస్వామికి కబురు పంపింది. దీంతో ఆయన అత్యవసరంగా దేశ రాజధాని ఢిల్లీకి బయల్దేరారు. ఢిల్లీలో బీజేపీ అగ్ర నేతలను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసే ఛాన్సుందని తెలుస్తోంది. అంతేకాకుండా వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మరోసారి బీజేపీ–ఏఐడీఎంకే పొత్తు ఉండే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఏఐడీఎంకే పార్టీ ఆఫీసును ఈపీఎస్ ప్రారంభించనున్నారు.

# శామీర్ పేట్ లో ఇఫ్తార్ విందు

## పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేశ్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి.

**సమయజ్యోతి, మేడ్చల్ జిల్లా 25 :**

ముస్లీం ల పవిత్ర మాతం రంజాన్ మాసం. ముస్లీం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ పండగను ఘనంగా జరుపుకుంటారు. రంజాన్ మాసం సందర్భంగా శామీర్ పేట్ మండల కేంద్రంలో లోని జామ మసీద్ లో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేశ్ యాదవ్ లు ఒకరినొకరు పండ్లు తినిపించుకున్నారు. ఈ సంఘటన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేశ్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఏసిపి రాములు, సిఐ శ్రీనాథ్, తహసిల్దార్ యాదగిరి రెడ్డి, ఆర్ఐ రాఘవ, శామీర్ పేట్ సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, శామీర్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, మజీద్ సదర్ మహ్మద్ యూసుఫ్, మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ముజిబుద్దిన్, మాజీ ఎంపీటీసీ డప్పు సాయిబాబా, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి శ్రీకర్ రెడ్డి, నాయకులు చాంద్ పాషా, మహ్మద్ యూసఫ్, ఇర్ఫాన్, అజ్మద్, నజం యూసుఫ్, ప్రభాకర్ రెడ్డి అశోక్, ఆనంద్, యాదగిరి, రవి, హనుమాన్ దాస్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# భక్తి శ్రద్ధలతో మల్లన్న కళ్యాణం

**సమయజ్యోతి హైదరాబాద్**

సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధ నగర్ డివిజన్ లోని అంబర్ నగర్ లో గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి చింతకింది సుజాత నివాసం లో మల్లన్న కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా బౌద్ధ నగర్ స్టాడింగ్ కమిటీ సభ్యులు కంది శైలజా మరియు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేంద్ర పద్మశాలి లు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో అనాదిగా కొమురవెల్లి మల్లన్నను కొలవడంతో పాటు రేణుకా ఎల్లమ్మ తల్లిని, మల్లన్న కు యిచ్చి భక్తి శ్రద్ధలతో వివాహం చేయడం చింత కింది సుజాత దంపతులు ధన్యులని వివరించారు.కార్యక్రమం లో సంతోష్ కిషోర్ గౌడ్, నరేష్, బల్ల గీత, శశికల సాయి, కుటుంబ సభ్యులు బోనాల తో ఊరేగించారు,





# పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

## కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

# బొక్కల గూడలో ఘనంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలు

## ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం బొక్కల గూడా కాలనీలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి,మడిపల్లి మనోజ్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ విజయోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ,మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం,ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని జెండా ఆవిష్కరణ అనంతరం విజయోత్సవ ర్యాలీ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,నిజమైన మాదిగల ఆత్మగౌరవానికి ఉనికికి అస్తిత్వానికి కంచుకోటగా నిలిచిన,వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ బొక్కల గుడా కాలనీ ఒక ప్రత్యేకత కలిగి ఉందని ఎస్సీ వర్గీకరణ విజయోత్స వాలు కనుల పండుగగా ఏర్పాట్లు చేసిన ఇక్కడి ఎమ్మార్పీఎస్ మొదటి తరం ఉద్యమ నాయకత్వానికి మరియు యువతకు మనసు పూర్తిగా జాతి పక్షాన ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు.మూడు దశాబ్దాల పోరాటంలో విజయం సాధించామంటే అది కేవలం మంద కృష్ణ మాదిగ పటిష్టమైన పోరాట ఫలితమే అని,అమరుల ప్రాణత్యాగం ఎస్సీ వర్గీకరణ వారికి అంకితమన్నారు.30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో ఈ కేంద్రం నుండి ఎందరో ఉద్యమకారుల శ్రమ,కష్టం,త్యాగం ఎంతో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వచ్చిన రిజర్వేషన్ అవకాశాలను మన జాతి బిడ్డలకు ఉన్నత చదువులు చదివించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రాజకీయంగా సంక్షేమ రంగాలలో మనకు రావలసినటువంటి అవకాశాల మీద దృష్టి పెట్టి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఇదే చైతన్యంతో ఉత్సాహంతో ఉద్యమ స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతి కుల పెద్దలు అడ్డేల రాజలింగు మాదిగ,మహిళలు, సీనియర్ నాయకులు సందురి వినయ్ సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శులు,పసుల వేణు కుమార్ మాదిగ,తరుడి శ్రీను మాదిగ, సందూరి,కైలాస్ స్వామి,రొడ్డ చిన్నయ్య,నడికుంట ఇస్తరి,రొడ్డ రమేష్,ఎల్లయ్య,దావు సతీష్ ఈరగోళ్ల శ్రీహరి,కౌలాస్ భూమన్న,కడ దారపు నవీన్,సంగర్తి అడెల్లు,అశోక్,కొమ్ము కిరణ్,పసుల ప్రవీణ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆమ్స్ ఆక్ట్ క్రింద కేసునమోదు

## - సీఐ బి సునీల్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ కు సంబంధించిన సలీం ఖాన్ అనే వ్యక్తి సోషల్ మీడియా అయిన ఇంస్టాగ్రామ్ లో తల్వార్లతో ఒక పోస్టును పెట్టడం జరిగింది,దానిని సుమోటో కేసు గా నమోదు చేసిన ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ సునీల్ మంగళవారం రోజు సలీం ఖాన్,బంగారిగూడ కు సంబంధించిన వ్యక్తిపై ఆమ్స్ ఆక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇదివరకే సలీం ఖాన్ అనే వ్యక్తి పలు ముఖ్యమైన కేసులలో నిందితుడుగా ఉన్న విషయాన్ని తెలిపారు.ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియో లు అయినా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.అదేవిధంగా కత్తులతో కానీ తల్వార్లతో గాని బొమ్మ తుపాకులతో కానీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం ఆమ్స్ ఆక్టిలో కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.




# నూతన హై మాస్ట్ లైటింగ్ ప్రారంభించిన గ్రామస్థులు

**సమయజ్యోతి న్యూస్ మార్చి 25 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆదేశాల మేరకు మండల నాయకులు చిలుకూరి భూమయ్య అద్వర్యం లో నూతన హై మాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగింది.ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చినందుకు గిర్నూర్ గ్రామస్థులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గిర్నూర్ మాజీ ఉప సర్పంచ్ గొల్లనాగు వినోద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిచైతన్య,యోగేష్,ఉపేందర్,అజయ్,శరత్ కృష్ణ,సతీష్,నాయకులు గ్రామస్థులు పాలుగొన్నారు.



# ధనం లో పేదోడు - గుణం లో ధనవంతుడు కళ్లెం పోశెట్టి

**సమయజ్యోతి న్యూస్ మార్చి 25 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రం లో గత కొద్ది రోజులుగా నీటి కట కటలు రావడం తో 5 వ బ్లాక్ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదురుకున్నారు. ఇట్టి పరిస్థితి ని గ్రహించిన స్థానికుడు కళ్లెం పోశెట్టి తన బోర్ లో పుష్కళంగా నీరు ఉన్నాయని తెలియజేసి గ్రామ పంచాయతీ సహాయం తో ఈ కాలనీ మొత్తం నీటి సరఫరా చేస్తున్నారు.కాలనీ వాసులు పోశెట్టిని పలువిధాల ప్రశంసించి శాలువా తో సన్మానించారు.ఇట్టి కార్యక్రమం లో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్, లక్ష్మీ నారాయణ, అజార్, ఆశం,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డీ

**సమయజ్యోతి న్యూస్ మార్చి 25 బజార్ హత్నూర్ బోథ్**

యువజన కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను పిలుపుమేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడంతో నేడు ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బోథ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం పోతారెడ్డి, ఈ ధర్నాలో పాల్గొడం జరిగింది.



# ఎస్ ఎల్ బి సి ఘటన మృతుడు ఇతడే

**సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట:**

ఎస్ ఎల్ బి సి టర్నల్ లో గత నెల 22న జరిగిన దుర్ఘటనలో 8 మంది చిక్కుకోగా అందులో ఈరోజు లభ్యమైన మృతదేహం యూపీలోని సఫిపుర ఉన్న జిల్లా బంగారు మావు గ్రామానికి చెందిన మనోజ్ కుమార్( 51)గా తెలిసింది. ఈయన కొన్నేళ్లుగా జయప్రకాశ్ అసోసిమేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. మృతుదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేసి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు




# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లైన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక పరీక్షలు నిర్వహించి మోతిబిందు ఉన్న వారిని శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ ఆసుపత్రికి తరలించారు. లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి 8 లక్షల భద్రత చెక్కు అందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

గత సంవత్సరం తాంసి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం గంగన్న కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే అన్ని సహాయ సహకారాలు సకాలంలో అందజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ గంగన్న భార్య ఎం ప్రమీలకు మంగళవారం రోజు భద్రత నుండి వచ్చిన 8 లక్షల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు.బాధిత కుటుంబానికి ఎలాంటి సహాయ సహకారాలైన జిల్లా పోలీస్ యంత్రాంగానికి సంప్రదించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బాధితులతో ఆరోగ్యం కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని తెలియజేసిన జిల్లా ఎస్పీ.ఈ కార్యక్రమంలో ఏఓ భక్త ప్రహల్లాద,సీసీ దుర్గం శ్రీనివాస్,సూపరిండెంట్ గంగాధర్,ప్రెసిడెంట్ పెంచాల వెంకటేశ్వర్లు,జైస్వాల్ కవిత పాల్గొన్నారు.



# గుంతల మైయంగ సొంపల్లి రోడ్డు

**సమయజ్యోతి న్యూస్ మార్చి 25 బజార్ హత్నూర్**

సిరికొండ మండలం లోని సోంపల్లి వెళ్లే దారిలో గుంతలతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది పొన్న ఎక్స్ రోడ్డు నుండి తలమద్రి సొంపల్లి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నది రాబోవు వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు సంబంధిత అధికారులు నాయకులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# స్థల వివాదంలో నాచారం బీఆర్ఎస్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు..

సమయజ్యోతి/నాచారం:

నాచారం కార్తికేయనగర్ కాలనీలోని ఓపెన్ ప్లాటుకు సంబంధించిన వివాదంలో స్థానిక బీఆర్ఎస్ నాయక డు నందికొండ శ్రీనివాస్ రెడ్డి పై నాచారం పోలీసుస్టేషన్లో కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళితే.. నాచారం కార్తికేయనగర్లో వీరబొమ్మ శేఖరకు నాలుగు ప్లాట్లున్నాయి. అందులో ఒకటి ప్లాట్ నం.164. ఈపాటులో సుమారు 250 చదరపు గజాల స్థలం ఉంది. ఇటీవలే కుంభమేళా యాత్రకు వెళ్లి మృత్యువుపాలైన కాలనీ అధ్యక్షుడు సురకంటి మల్లారెడ్డి ఇంటి ముందు ఈ ఖాళీ ప్లాటు ఉంది. కొంతకాలంగా ఈపాటు స్థలంపై శేఖర్కు, నందికొండ శ్రీనివాస్ రెడ్డికి మధ్య వివాదం నడుస్తోంది. ఈనేపథ్యంలో ఇటీవల మల్లారెడ్డి చనిపోయినపుడు ఈస్థలంలో శ్రీనివాస్ రెడ్డి టెంట్ వేశాడు. ఇప్పటి వరకూ దాన్ని తొలగించలేదు. దాంతో శేఖర్ తన స్థలంలో వేసిన టెంట్ను తొలగించాలని పలుసార్లు శ్రీనివాస్ రెడ్డికి చెప్పాడు. ఆయన తొలగించక పోవడంతో శేఖర్, ఆయన మనుషులు సోమవారం సదరు ప్లాటు స్థలంలో టెంటు తొలగించేపని చేపట్టారు. అదేగాకుం డా ప్లాటు స్థలం చుట్టూ రేకులతో ప్రహరీని నిర్మించే పనిని ప్రారంభించారు. విషయం తెలుసుకు న్న నందికొండ శ్రీనివాస్ రెడ్డి సదరు స్థలం వద్దకు చేరుకుని వారిని అడ్డగించాడు. దాంతో శేఖర్ నాచారం పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. ఇరువురి డాక్యుమెంట్లు పరిశీలిం చిన ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి డాక్యుమెం ట్ క్యాన్సిలేషన్ అయిందని పేర్కొంటూ అతనిపై కేసు నమోదు చేశాడు. పోలీసులు శ్రీనివాస్ రెడ్డికి 410 నోటీసు ఇచ్చారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకూ టెంటు ఉన్నందుకుగాను శ్రీనివాస్రెడ్డి మల్లారె డ్డి కుమారునికి రూ.1.20 లక్షల బిల్లు వేసినట్లు తెలిసింది.



# వి.ఎస్.టి ఇండస్ట్రీస్,రెడ్ క్రాస్ ఆధ్వర్యాన..

- ముప్పిరెడ్డిపల్లి లో ఉచిత ఆరోగ్య శిబిరం.

350మంది రోగులకు పరీక్షలు.

- హాజరైన ఎంపీడీవో, వి.ఎస్.టి ప్రతినిధులు.

రామాయంపేట,సమయజ్యోతి

మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలో మంగళవారం,రోజున ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వి ఎస్ టి సిగరెట్ ఇండస్ట్రీ సౌజన్యంతో ముప్పిరెడ్డిపల్లి గ్రామ,పంచాయతీలో ఈ క్యాంపు నిర్వహించారు. దీనిలో 350 మంది రోగులు చేరుకొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేసుకున్నారు. రోగులకు అవసరమైన మందులను, ఉచితంగా పంపిణీ,చేశారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సింగం శ్రీనివాసరావు,జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి, డి.జి శ్రీనివాసశర్మ, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, సభ్యులు దామోదర రావు,లక్ష్మణ్ యాదవ్, సతీష్ రావు, మద్దెల సత్యం, డీలర్ శ్రీను,వి.ఎస్.టి ఇండస్ట్రీ ప్రతినిధులు గోపికృష్ణ,కిషోర్ కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి,సి హెచ్.ఓ లు బాల నర్సయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాలి

రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెన్ వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రైతుకు సకాలంలో సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకాల ధాన్యాలు వేరువేరు ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ఎండాకాలం దృశ్య రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. సిబ్బంది కొనుగోలు రిజిస్టర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తేమ యంత్రాన్ని నీడలోనే ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాల కు ఎంపికైన కొండ శ్రియన్

సమయజ్యోతి న్యూస్ మార్చి 25

బజార్ హత్నూర్ బోథ్



సోనాల మండల కేంద్రనికి చెందిన కొండ ప్రవీణ్ కుమార్ కుమారుడు కొండ శ్రియాన్ నేడు విడుదలైన నవోదయ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన నవోదయ పాఠశాల కు ఎంపికైన తల్లిదండ్రులు తెలిపారుశ్రీయాన్ ను సోనాల గ్రామస్తులు అభినందించారు

# SLBC టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన

- మనోజ్ కుమార్ మృతదేహం: గుర్తింపు

నాగర్ కర్నూల్. మార్చి 25.

సమయజ్యోతి



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామం లోని SLBC టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిలో మార్చ్ 9వ తేదీ ఆదివారం రాత్రి పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించగా,(25-03-2025,) మంగళవారం జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీలో ఇంజనీర్ గా విధులు నిర్వహించిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ కుమార్ s/o అర్జున్ ప్రసాద్ మృతదేహం గా గుర్తించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ప్రభుత్వం తరపున 25 లక్షల ఎక్స్ గ్రేషియా వారి కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు, వైద్య పరీక్షల అనంతరం మృత దేహాన్ని వారి స్వగ్రామానికి తరలించనున్నట్లు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఉన్నావ్ జిల్లా బంగార్మో గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ S/O అర్జున్ ప్రసాద్. కుటుంబ వివరాలు,మృతుని భార్య స్వర్ణలత,కుమారుడు ఆదర్శ్ ,కుమార్తె శైలజ ,తల్లి జమున దేవి,

# కరీంనగర్ జిల్లాకు మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలని హుస్నాబాద్ కు తరలించడం సరికాదు

కరీంనగర్ కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

సిపిఐ నగరకార్యదర్శి,సహాయ కార్యదర్శి

సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజులి.

కరీంనగర్ సమయజ్యోతి

కరీంనగర్ జిల్లాకు మంజూరు అయిన ఇంజనీరింగ్ కళాశాలను పొన్నం ప్రభాకర్ తన శాసనసభ నియోజకవర్గంలోని హుస్నాబాద్ కి తరలించడం పట్ల సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు విచారం వ్యక్తం చేశారు కరీంనగర్ నగరంలో ఉన్న శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మిస్తే కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేదని తను జన్మనిచ్చిన ప్రాంతంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ రావడం పొన్నం కి ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న అన్ని జిల్లాల్లో ఇంజనీరింగ్ కళాశాలు ఉన్నాయని కరీంనగర్ నగర కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్య హబ్ గా కరీంనగర్ మారుతుందని పొన్నం ప్రభాకర్ తన వ్యక్తిగత స్వార్థం కోసం కరీంనగర్ కాకుండా సిద్దిపేట జిల్లాహుస్నాబాద్ లో నెలకొల్పడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లే దారిలో నిర్మించిన ప్రజలు సంతోషించే వారని కానీ తన ఇష్టారాజ్యంగా ఎక్కడో మారుమూల ప్రాంతంలో నిర్మిస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. వెంటనే ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ జిల్లాలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.




# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి.

గత ప్రభుత్వంలో మంజూరు ఐన పనుల ను పూర్తి చేయండి.

తొర్రూరు మార్చ్ 25సమయజ్యోతి

పాలకుర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ హయాంలో మంజూరు అయ్యి ఆగిపోయిన అభివృద్ధి పనులు కొనసాగించాలని అసెంబ్లీ కి వెళ్లి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ను ఆయన ఛాంబార్ లో కలిసి పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను తెలిపి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మరియు అలాగే ఇరిగేషన్ మినిస్టర్ ఛాంబర్ లో అక్కడి అధికారులను కలిసి రైతులు సాగు నీళు లేక ఇబ్బంది పడుతున్నారు అని ఇప్పటికే వేల ఎకరాలు ఎండిపోయాయని ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగు నీళ్లు అందియాల్సందిగా కోరినారు. రైతులు ప్రజలు తాగునీరు సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి మల్లారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీఎం అవార్డ్స్ 2024 కి నార్నూర్ ఎంపిక

## నార్నూరులో పర్యటించిన నీతి అయోగ్ కేంద్ర బృందం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

పీఎం అవార్డ్స్-2024 కోసం దేశ వ్యాప్తంగా 426 ఆస్పిరేషనల్ బ్లాక్ లో టాప్-30 లో నార్నూర్ ఎంపికైన సందర్భంగా మంగళవారం కేంద్ర బృందం నార్నూర్ మండలం లోని జామడ,గుంజాల,నార్నూర్ లోని ఎంపిడిఓ కార్యాలయం,నాగల్ కొండ లలో పర్యటించారు. ముందుగా నీతి ఆయోగ్ కేంద్ర బృందం నార్నూర్ పర్యటన లో భాగంగా విచ్చేసిన సందర్భంగా డైరెక్టర్ మృత్యుంజయ ఝా,శుభోద్ కుమార్ డిప్యూటి సెక్రటరీ లను స్థానిక పేన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను,జ్ఞాపికను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. జామడ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం,శ్యామ్ మామ్ పిల్లల వివరాల పై ఆరా తీసి,సీమంతం కార్యక్రమం లో పాల్గొని,అనంతరం జామడ ఆశ్రమ ఉన్నత పాఠశాలను నీతి ఆయోగ్ కేంద్ర బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ గురించి,పాఠశాల సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాఠశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతుల గురించి,అందిస్తున్న నాణ్యమైన విద్య పాఠశాలలో ఉన్నటువంటి కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ,డిజిటల్ క్లాసెస్ బోధన గూర్చి వివరించారు. పదవ తరగతి విద్యార్థుల 100% ఫలితాల కొరకు చేపట్టుతున్న "మిషన్ లక్ష్యం" ప్రణాళిక గురించి వివరించారు. గిరిజన బాలికలలో రక్తహీనత తో బాధపడుతున్నారని విషయమును గ్రహించి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఉట్నూర్ లో ప్రారంభించిన గిరిజన పోషణ్ మిత్ర కార్యక్రమం గురించి అదేవిధంగా విద్యార్థులకు వారానికి రెండుసార్లు ఇప్పపువ్వు లడ్డు,విటమిన్ సి,పోలిక్ యాసిడ్,ఐరన్ మాత్రలు అందిస్తున్న విషయాలను చెప్పారు. ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్ర సందర్శన దృశ్యమాధ్యమాలను చూపిస్తూ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఆంగ్ల భాష నైపుణ్యాభివృద్ధి కొరకు చేపట్టినటువంటి యంగ్ పోరితెర్స్ క్లబ్ నిర్వహణ గురించి వివరించారు. అందులో భాగంగా ఏడవ తరగతి అమ్మాయి మడావి సబిత ను యంగ్ ఒరేటర్స్ గురించి తన మాటల్లో చెప్పమన్నారు. విద్యార్థిని చాలా చక్కగా చెప్పడంతో షాలువాతో సన్మానించి అభినందించారు. పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను తెలుసుకుంటూ పాఠశాల మొత్తము తిరిగి ప్రతి గదిని పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా,తలమడుగు మండలం పల్లి (కే) గ్రామంలో శబరిమాత ఆలయ 37వ వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు నిర్వహించి,గ్రామంలో పల్లకి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ముడుపు మౌనీష్ రెడ్డి పాల్గొని పల్లకి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన బృందాల సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో గ్రామస్తులు ఈశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,పాండు,రాంచందర్ రెడ్డి,లింగారెడ్డి, స్వామి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 25.

నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నేత జీషన్ ఖాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి, నిర్మల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ అఫ్సర్ యూసుఫ్ జాహి,శుభకరణ్ సీనియర్ న్యాయవాది , వాజిద్ అహ్మద్ ఖాన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు అనీస్ ఖాన్, జాహెద్ అలీ, సీనియర్ జర్నలిస్ట్ జలీల్ అజహర్, ఎలక్ట్రీషియన్ మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్, డీజిల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలి

## ఎక్సైజ్ సుంకాలు తగ్గించుకోవాల్సిందే

## పన్నులపై ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ జనాన్ని దోచుకోడం మానుకోకుంటే సమాజంలో అస్థిరతకు కారణం కాగలదు. పెట్రోల్, డీజెల్, వంట గ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి పాలకులు వెనకాడుతున్నారు. అనుత్పాదక రంగాలకు అతిగా ఖర్చు పెట్టడం మానుకోవాలి. ఓట్లను రాబట్టే పథకాలను పక్కన పెట్టాలి. వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలన్న దురుద్దేశ్యం తప్ప మరోటి కానరాదు. ఇంధన ధరలను అదుపు చేయడంతో పాటు, సామాన్యులకు కూడా ధరలు అందుకునేలా ఉండాలి. పెట్రోల్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం సరైన నిర్ణయంగా గుర్తించాలి. అదేపనిగా పన్నుల రూపంలో ప్రజలను దోచుకోవడం తగదని గుర్తించాలి. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలపై భారాలు మోపడం సరికాదని పాలకులు గమనించాలి. పెట్రోలులపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకుంటేనే ఆ మేరకు వీటి ధరలు తగ్గి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. ఇలాంటి సుంకాలతో భారం మోపే బదులు పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. కానీ తాజాగా ఎంపిల జీతభత్యాలను, పెన్షన్లు పెంచుకున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుం టున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. జిఎస్టీ పేరుతో ఇప్పటికే వాయింపులు ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. నేలవిడిచి సాము చేసే పద్ధతిని విడనాడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు. దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలకు మేలు చేసిన వారు అవుతున్నారు. ఈ లెక్కన త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు తమ దోపిడీ విధానాలను పక్కన పెట్టి ప్రజలను పన్నుల భారం నుంచి తప్పించాలి. దుబారా తగ్గించుకోవడం చేయాలి.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

## ఏడాదయినా కార్యరూపం

## దాల్చని పథకం

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

## అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# ఎస్‌ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

**మహబూబ్‌నగర్, మార్చి25(సమయజ్యోతి):**

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ం



# దిగుమతులపై ఆధారపడితే ముప్పే

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

ప్రపంచ సరకుల మార్కెట్లలో రష్యాది ప్రధాన పాత్ర కావడంతో అక్కడి కుదుపులన్నీ మనపై ప్రభావం చూపక మానవు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సహజవాయు ఎగుమతిదారు రష్యా. రెండో అతి పెద్ద చమురు ఎగుమతిదారూ ఆ దేశమే. ఆ దేశ జీడీపీలో అయిదోవంతు వీటి పుణ్యమే. ప్రపంచ చమురు దిగుమతుల్లో 12 శాతం రష్యా నుంచే వస్తాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైనప్పటి నుంచి ముడి చమురు ఫ్యూచర్లు 26 శాతం పైగా పెరిగాయి. గత డిసెంబర్‌లో బ్యారల్ 70 డాలర్లున్న అంతర్జాతీయ ముడి చమురు ధర ఇప్పుడు దాదాపు రెట్టింపు అయింది. చమురు అవసరాల్లో 85 శాతానికి దిగుమతులపైనే ఆధారపడ్డ దేశం మనది. ఇప్పుడిక ముడిచమురు దిగుమతి ఖర్చు భారీగా పెరుగుతుంది. చమురు కోసం రష్యాపై ఆధారపడ్డ పాశ్చాత్య దేశాలు తంటాలు పడుతున్నాయి. చమురు ధరల కారణంగా పెరిగే ఆ ఖర్చు ప్రభావం సరకుల రవాణా మీద పడుతుంది. సరకుల రేట్లకు రెక్కలొస్తాయి. ఆహార ధరలు పెరుగుతాయి. గోధుమలు, మొక్కజొన్న, బార్లీ ప్రపంచ ఎగుమతుల్లోనూ రష్యా, ఉక్రెయిన్లది గణనీయమైన పాత్ర. వాటి రేట్లూ పెరుగుతున్నాయి. మన ఎరువుల దిగుమతుల్లో దాదాపు 17 శాతం పొటాష్, 60 శాతం ఎన్పీకే ఎరువులు రష్యావే. ఈ క్రమంలో దిగుమతులపై ఆధారపడ్డ మనం ధరల దాడిని ఎదుర్కోవాల్సి వస్తో ంది.

# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి

## నదుల అనుసంధానం ఎజెండా కావాలి

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని ముందుందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

# పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

## ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమధనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు- ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

# జగ్గయ్యపేటలో భారీ అగ్ని ప్రమాదం

## మిర్చికోల్డ్‌స్టోరేజీలో చేలరేగిన మంటలు

**అమరావతి, మార్చి25(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం. కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం.

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

## మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

## లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు పెంచింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు-చేశారు. కమిటీ- కాలపరిమితి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

# పార్లమెంట్‌ను తప్పదోవ పట్టించిన మంత్రి

## కిరణ్ రిజిజుపై కాంగ్రెస్ హక్కుల నోటీసు



**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలు ఆపాదిస్తూ సభను 'తప్పుదోవ పట్టించి నందుకు' పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుపై సభా హక్కుల తీర్మానానికి లోక్‌సభలోని కాంగ్రెస్ విప్ మాణిక్కమ్ టాగూర్ మంగళవారం ఒక నోటీస్ ఇచ్చారు. లోక్‌సభలో కార్యక్రమాలు, ప్రవర్తన నిబంధనావళి పరంగా రిజిజు సోమవారం సభను 'కావాలనే తప్పు దోవ పట్టించారు' అని కాంగ్రెస్ ఎంపి టాగూర్ లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాకు అందజేసిన తన నోటీసులో ఆరోపించారు. 'సోమవారం సభ సమావేశమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు కిరణ్ రిజిజు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలను ఆపాదించారు. శివకుమార్ ఆతరువాత ఆ ప్రకటనలను అబద్ధాలని, పరువునష్టం కలిగించేవని ఖండించారని టాగూర్ పేర్కొన్నారు. తదనుగుణంగా రిజిజు వ్యాఖ్యలు సభా హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, సభను ధిక్కరిస్తున్నాయని, సభలో అబద్ధపు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం సభా హక్కులకు భంగకరం, ధిక్కరణ కిందకు వస్తు న్నాయని టాగూర్ అన్నారు. ఈ వ్యవహారంలో కిరణ్ రిజిజుపై సభా హక్కుల ఉల్లంఘన ప్రక్రియ ప్రారంభిం చాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని టాగూర్ తెలిపారు. రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు ముస్లింలకు రిజర్వేషన్ కల్పన నిమిత్తం రాజ్యాం గాన్ని తమ పార్టీ సవరిస్తుందని ప్రకటించినట్లు- రిజిజు సోమవారం సభలో చెప్పారు. మంత్రి ఆ నాయకుని పేరు ప్రస్తావించకపోయినప్పటికీ ఆయన శివకుమార్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు. 'ఆ ప్రకటనను తేలికగా తీసుకోజాలం' అని మంత్రి చెప్పారు. ఆ వ్యాఖ్యలు ఎవరో సాధారణ పార్టీ కార్యకర్త నుంచి కాకుండా రాజ్యాంగ పదవిని నిర్వర్తిస్తున్న నేత నుంచి వచ్చాయని రిజిజు తెలిపారు. శివకుమార్ చేసినట్ల-గా పేర్కొంటు-న్న ప్రకటనలపై ఎగువ సభను 'తప్పుదోవ పట్టించినందుకు' రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, పార్లమంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులపై సభలోని కాంగ్రె చీఫ్ విప్ జైరామ్ రమేష్
కూడా సోమవారం సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే.

# పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

## కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**



బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతౌ చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అర్ధరాత్రి బిర్యానీసెంటర్ పేలుడు

## ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు

**నల్లగొండ, మార్చి25(సమయజ్యోతి):**

ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

# వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ-1 వల్లభనేని వంశీ మోహన్, ఏ-4 గంటా వీర్రాజు, ఏ-7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ-8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా సింగిల్ బ్యారేక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారేక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.



# హరితహారంలో హానికర కోనోకార్పస్ చెట్లు

## మాజీమంత్రి వేముల వ్యాఖ్యలపై స్పీకర్ వెల్లడి

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హరితహారం కార్యక్రమంపై ఆసక్తి కరమైన చర్చ చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 200 కోట్ల మొక్కలు నాటామని, దీంతో రాష్ట్రంలోని అటవీ కవచం 7 శాతం పెరిగిందని వివరించారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ, హరితహారం పేరుతో నాటిన మొక్కల్లో ఆరోగ్యానికి హానికరమైన కోనోకార్పస్ చెట్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వ్యాఖ్యా నించారు. ఈ చెట్లు- ఆక్సిజన్ ఉత్పత్తికి ముప్పుగా మారుతాయని, పైగా అవి పక్షులకు కూడా సహజ వాతావరణాన్ని అందించలేవని తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఈ చెట్లు- కొద్ది మాత్రమే నాటినట్లు- సమర్థించగా, స్పీకర్ పెద్ద ఎత్తున నాటినట్లు- స్పష్టం చేశారు. హైవేలు, డివైడర్లు సహా అనేక ప్రాంతాల్లో ఇవి కనిపిస్తున్నాయని, కాబట్టి వీటిని వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

## గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం

## విచారణ ఏప్రిల్ 2కు వాయిదా

**న్యూఢిల్లీ,మార్చి25(సమయజ్యోతి):**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు.

# మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

### వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**



బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్ రావు, కేటీ-ఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.

# వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

### అక్కడిక్కడే ఇద్దరు మృతి

**సూర్యాపేట,మార్చి25(సమయజ్యోతి):**

సూర్యాపేట హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అనంతగిరి మండలం శాంతినగర్ పరిధిలో హైవేపై మొక్కలకు నీళ్లు కొడుతున్న నీళ్ల ట్యాంకర్ లారీని ఇన్నోవా కారు వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని ఇద్దరు ఘటనాస్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యాపేట జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరిగ్గా రెండు రోజుల క్రితమే.. ఆటోను ఓవర్ టేక్ చేయబోయిన ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో ఒకే కుటు-ంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం వద్ద చోటు-చేసుకున్నది. దంపతులు, ఎనిమిదేండ్ల కుమార్తె ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. తీవ్ర గాయాల పాలైన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.

# ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ ఎపి మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు అంటే 31 ఏప్రిల్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు- ప్రభుత్వం వెల్లడించింది.

# బైక్ రేసర్ వీరంగం

### కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బైక్ రేసర్ వీరంగం సృష్టించాడు. వేగం దూసుకెళ్లి ఓ కారును ఢీకొట్టడమే కాకుండా.. అడ్డు వచ్చిన పోలీస్ కానిస్టేబుల్‌పై బీర్ సీసాతో దాడి చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. టోలి చౌకీ నుంచి వేగంగా దూసుకొస్తున్న బైక్ రేసర్ ఖాజా బంజారాహిల్స్‌లోని ఒమేగా హాస్పిటల్ వద్ద కారును ఢీకొట్టాడు. దీంతో కార్ డ్రైవర్, ఖాజా మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో బంజారాహిల్స్ పీఎస్‌లో డ్యూటీ- నిమిత్తం అదే రూట్‌లో వెళ్తోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్ ఇద్దరినీ వారించే ప్రయత్నం చేశాడు. ఆగ్రహానికి గురైన బైక్ రైడర్ ఖాజా బీర్ బాటిల్‌తో కానిస్టేబుల్ శ్రీకాంత్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఖాజాపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ శ్రీకాంత్ ఫిర్యాదు చేశాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న కానిస్టేబుల్ శ్రీకాంత్‌ను వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ పరామర్శించారు.

# మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్

### ప్రమాదంలో గాయపడ్డ యువతి

**హైదరాబాద్,మార్చి25(సమయజ్యోతి):**

హైదరాబాద్‌లోని బాలనగర్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసు సంచలనం రేపింది. మద్యం మత్తులో ఓ యువకుడు ఫార్చునర్ కారుతో యువతిని బలంగా ఢీకొట్టి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనలో 19 ఏళ్ల యువతి సాయి కీర్తి తీవ్రంగా గాయపడింది. మంగళవారం ఉదయం బాలనగర్ ఐడీపీఎల్ చౌరస్తాలో ఈ ఘటన జరిగింది. ఫార్చునర్ కారులో అతివేగంగా ప్రయాణిస్తున్న యువకుడు మద్యం మత్తులో ఉండటంతో అదుపుతప్పి రోడ్డుపై నడుస్తున్న సాయి కీర్తిని ఢీకొట్టాడు. అయితే, ఆక్సిడెంట్ చేసిన వెంటనే కారు ఆపకుండా అక్కడి నుంచి పరుగుతీశాడు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు నేరుగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిని ఫతేనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. అతడిని బల్కంపేట్‌కు చెందిన గొగం అనిల్‌గా గుర్తించారు. దర్యాప్తులో అనిల్ తన స్నేహితులతో కలిసి మొయినాబాద్‌లోని ఓ ఫాం హౌస్‌లో పార్టీ చేసుకున్నట్లు- పోలీసులు వెల్లడించారు. పార్టీ అనంతరం మద్యం మత్తులోనే కారును నడిపాడు. అతివేగం, మద్యం మత్తే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సాయి కీర్తిని అత్యవసర చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

# పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన

### 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్
### జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు
### భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి
### రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటు-వంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ - టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు-, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారమవుతాయని తెలిపారు.

ప్రైవేటు- భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు- దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు-ందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు- పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసుపుస్తకం జారీ చేయడంతో పాటు-, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టు-బడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టు-బడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీ-లో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ- ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# మెగా డీఎస్సీపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. నోటిఫికేషన్ అనంతరం వెనువెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టి.. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో వైసీపీ పాలనకు విసిగెత్తిన ప్రజలు మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలందరికీ అందాలని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభించి, రూ.15 వేల చొప్పున కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు 10 సూత్రాల ఆధారంగా పని చేయాలని, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందేనని అధికారులకు సూచించారు. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలని అన్నారు. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలని, అందుకు వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా ఇప్పటికే కూటమి సర్కార్ డీఎస్సీ సిలబస్ విడుదల చేయగా.. వచ్చే నెలలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేయనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఎలాంటి చిక్కులు, అడ్డంకులు ఉండకుండా జారీ చేసేందుకు, భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 16,371 టీచర్ పోస్టుల్లో.. 6,371 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, 7,725 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 1,781 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ పోస్టులు, 286 పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు, 52 ప్రిన్సిపల్ పోస్టులు, 132 పీఈటీ టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు...

### - సభా స్టలిని పరిశీలించిన..
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సమయజ్యోతి న్యూస్ హుజూర్నగర్**

హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి గారి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్టంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరా ను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు ఆప్రోచ్ రోడ్డును వేయాలని,బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.

విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు.హెలిప్యాడ్ ను, ఆప్రోచ్ రోడ్లు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి,రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.

తదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్,సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ /ఎంపిఓ ఇంచార్జి గా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు.అధికారులు ఐడి కార్డులు ధరించాలని అన్నారు. సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య

**సమయజ్యోతి ఆలేరు మార్చి 25**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత జవళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాలా చైతన్య మహేందర్రెడ్డి మంగళవారం వారి నివాసంలో మర్యాద ప్రభావం కలిసి షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ యార్డ్ కు అదనపు గోదామును మంజూరు చేయాలని ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు వెంటనే స్పందించి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఉన్నారు



# ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ

**మేలో తల్లికి వందనం అమలు**
**కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**
**2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం**
**రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి**
**ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి**
**విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి**
**కెలక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఇద్దేశం**

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి..




పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజక వర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారుమే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

**ఏదో రకంగా జగన్‌ను అరెస్ట్ చేసే కుట్ర-ఎంపి శ్రీకృష్ణదేవరాయలుపై మండిపడ్డ పేర్నినాని**

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

ఏపీలో లేని లిక్కర్ స్కాం పేరు చెప్పి కూటమి ప్రభుత్వం ఏదో ఒక రకంగా తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ను అరెస్ట్ చేయాలని చూస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎక్సైజ్ శాఖలో ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి గతంలో తనను బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారని.. ఇప్పుడు ఆయనను బెదిరించి తప్పుడు స్టేటిమెంట్ లు తీసుకున్నారన్నారు. అమాయకుల పేర్లు చెప్పి ఏదో ఒక రకంగా జగన్ ను ముద్దయిని చేయాలని చూస్తున్నారన్నారు.. ఏదో ఒక రకంగా జగన్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యమే వారిలో కనిపిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. టీడీపీ గూటికి చేరి చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ పేరు లేకపోయినా.. ఎవరి పేరు మీద మీరు పెట్టుబడులు పెట్టారో మీ అంతరాత్మను తెలుసన్నారు.. తప్పుడు వాంగ్మూలాలతో కౌరవ సభలో మాట్లాడినంత మాత్రాన జంకేది లేదన్నారు. చిలక పలుకులు పలుకుతున్న కృష్ణదేవరాయలు స్కిల్ స్కాంలో చంద్రబాబుకి ఇచ్చిన ఈడీ, ఐటీ నోటీ-సులపై కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏపీలో లిక్కర్ వ్యాపారం జరిగినప్పుడు ఏం తప్పులు జరిగాయని మీరు అనుకుంటున్నారు.. ఆ సమయంలో మీరు వైసీపీలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు.. గతంలో డిస్టలరీలకు చెల్లించిన రేటెంత.. ఇప్పుడు చెల్లిస్తున్న రేటెంత..అంటూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పేర్నినాని ప్రశ్నల వర్షం కురిపించారు .. ఇవాళ మద్యం షాపులను వచ్చిన వారి దగ్గర నుంచి బెదిరించి లోబరచుకున్నారని ఆరోపించిన ఆయన.. ఎమ్మెల్యే నుంచి సీఎం వరకు దండుకుంటు-న్నారు..



ఆఖరికి గీత కార్మికులకు ఇచ్చిన షాపులు కూడా బలవంతంగా లాక్కుంటు-న్నారని విమర్శించారు.. మీ సీఎం చంద్రబాబుకు ఇచ్చిన ఐటీ నోటీసులపై కూడా మాట్లాడాలి.. ఈడీ నోటీసు సగంలో ఎందుకు పక్కనపెట్టారో చెప్పాలి.. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ లీలలు కూడా అడగండి.. స్కిల్ స్కాం స్టార్ట్ అవగానే ఆయన ఏమై పోయారు.. అప్పుడు ఎక్కడికి వెళ్ళారు.. ఎప్పుడు వచ్చారు.. ఏం చేస్తున్నారు.. ఇవన్నీ అడగాలని మాజీ మంత్రి పేర్నినాని సూచించారు..

# వేసవి నీటి ఎద్దడిపై కార్యాచరణ

**వేసవి ఊర్తయ్యే వరకు కాల్‌సెంటర్లు**
**మరో లక్ష ఎకరాల్లో అరకు కాఫీ ఉత్పత్తి**
**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

వేసవి నీటి ఎద్దడిపై సీఎం చంద్రబాబు ఆయా జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో కాల్‌సెంటర్లు పెట్టుకోవాలని.. తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీళ్ల సమస్యలపై జీపీఎస్ రియల్ టైమ్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర సదస్సులో ఆదేశించారు. వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు ఎక్కడైనా సరే తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం వేసవి కాలం పూర్తయ్యేవరకు జిల్లాలో తాత్కాలిక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచినీళ్ల సమస్య ఎక్కడైనా తలెత్తినా దాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించి పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను అన్నింటిని నీటితో నింపాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు తాగునీరు అందించే ఏర్పాట్లకు సంబంధించి ఎక్కడా కూడా నిధులకు కొరత లేదని, జిల్లా కలెక్టర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వేసవి నీటి ఎద్దడి ఎదుర్కోవడంలో హేతుబద్ధంగా పనిచేయాలని, అప్పుడే ప్రజలు మన పనులను హర్షిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో పీఎం సూర్య ఘర్ పథకంపై కూడా సీఎం చంద్రబాబు సమీక్షించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆ ప్రకారం ఈ ఏడాది ఏపీలో 20 లక్షల రూఫ్ టాఫ్ సోలార్ యూనిట్లు- ఏర్పాటు- చేసే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ప్రభుత్వంలో బడుగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పీ4లో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. డ్వాక్రా, మహిళా సంఘాల ద్వారా పేదలను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదాన్ని ముందుకు తీసుకొచ్చా మన్నారు. గిరిజన సంక్షేమంలో భాగంగా ఆరకు కాఫీని ప్రోత్సహించాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. వచ్చే ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించా మన్నారు. కాఫీ సాగులో అంతరపంటగా వేసే నల్ల మిరియాలు, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్, జీడి వంటి పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. గిరిజన ఉత్పత్తుల పరిరక్షణకు అవసరమైతే డ్రోన్ -టె-క్నాలజీని వాడు కోవాలన్నారు. సేంద్రియ సేద్యానికి అరకులో మంచి అవకాశాలు ఉన్నాయని సీఎం చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వనరులు ఉన్నాయని,

# పథకాల సమర్ధ అమలుకు చర్యలు

**రెండు రోజుల సదస్సులో దిశా నిర్దేశం**
**కలెక్టర్ సదస్సులో సిఎస్ వెల్లడి**

**అమరావతి,మార్చి25(సమయజ్యోతి):**

సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు తగిన దిశానిర్దేశర చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. అదే విధంగా ఆయా పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈరెండు రోజుల సమావేశంలో కృషి చేయడం జరిగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు- జరిగే కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా నిర్దేశిరచుకున్న లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశనర చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి స్థాయి అధికారిని జిల్లా ఇన్చార్జి గా నియమించడం జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో జిల్లాల వారీగా జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇస్తారని సిఎస్ చెప్పారు.అదే విధంగా వాట్సాప్ గవర్నెన్స్,గ్రీవియెన్స్ రిడ్రస్సల్ విధానం, భూ సంబంధిత అంశాలు,సమ్మర్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని అన్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు- ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆలక్ష్య సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు- జరగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభమైంది.ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌పై బహిరంగ వ్యాఖ్యలు సరికాదు

**చంద్రబాబు,పవన్ కేంద్రంతో టచ్‌లోనే ఉన్నారు**
**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్య**

**రాజమండ్రి,మార్చి25(సమయజ్యోతి):**

నియోజకవర్గాలు పునర్విభజనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్రంతో అంతర్గతంగామాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉన్నాం కాబట్టి ఈ వ్యవహారంపై బహిరంగంగా మాట్లాడకూడదని పేర్కొన్నారు.. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందు నుంచి చాలా క్రమశిక్షణ పాటించాయి.. ఇప్పుడు జనాభా పేరుతో సీట్లు- తగ్గించడం సరికాదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడాడు.. మరో మూడేళ్ల తర్వాత అధికారంలోకి వస్తానని జగన్ అంటున్నాడు.. జగన్ వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకే అంటూ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయి.. జగన్ హయాంలో పంటలకు ఇన్సూరెన్స్ కూడా చెల్లించక రైతులు వేల కోట్ల నష్టపోయారు.. జగన్ హయాంలో గ్రామాల్లో ఒక రోడ్డు కూడా వేయలేదని విమర్శించిన ఆయన.. జగన్ మళ్లీ జైలు ఊచలు లెక్కించాల్సిందే అన్నారు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సహాయ నిధి నుంచి ప్రజలను ఆదుకుంటున్నాం.. మేలో తల్లికి వందనం, జూన్ లో అన్నదాత సుఖీభవ అమల చేయబోతున్నాం.. రానున్న పుష్కరాలకు రాజమండ్రి చుట్టు-పక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందెల ప్రణాళికలు వేస్తున్నామని వెల్లడించారు.. రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగబోతుంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో ఇప్పటికే మాట్లాడానని తెలిపారు.. గతంలో వైసీపీ కార్యాలయానికి రాజమండ్రిలో అధికారులు తక్షణమే స్థలం ఇచ్చేశారు.. కానీ, టీ-డీపీ కార్యాలయం కోసం స్థలం అడుగుతుంటే అధికారులు ఇవ్వడం లేదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు.

# ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

**రాయపూర్,మార్చి25(సమయజ్యోతి):**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.కాగా, ఈ నెల 20వ తేదీన బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

# పెట్రో ధరలపై పన్ను తగ్గింపు ఏమయ్యింది

**కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన షర్మిల**

**విజయవాడ,మార్చి25(సమయజ్యోతి):**

ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. పక్కనున్న రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కూటమిని గెలిపిస్తే ఇంధనంపై పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈరోజు పెట్రోల్ ధర రూ. 109.60 పైసలు, డీజిల్ ధర రూ 97.47 పైసలుగా ఉందన్నారు. పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో లీటరు పెట్రోల్ ధర రూ.100.86 పైసలు, డీజిల్ ధర రూ.92.39పైసలని తెలిపారు. అంటే తమిళనాడుతో పోల్చితే మన దగ్గర పెట్రోల్ మీద 9 రూపాయలు, డీజిల్ మీద 5 రూపాయలు ఎక్కువ ఉందన్నారు. అలాగే కర్ణాటకలో లీటరు పెట్రోల్ ధర రూ.102.90పైసలు, డీజిల్ ధర రూ.88.99పైసలు ఉందని.. కర్ణాటకతో పోల్చితే ఏపీలో పెట్రోల్ మీద లీటరుకు 7 రూపాయలు, డీజిల్ మీద 9 రూపాయలు ఎక్కువగా ఉందని చెప్పారు. ఇంతే కాకుండా పక్కనున్న తెలంగాణలో లీటరు పెట్రోల్ ధర. రూ 107.46పైసలు, డీజిల్ ధర రూ. 95.70పైసలుగా ఉందని అన్నారు. అంటే తెలంగాణతో పోల్చినా ఏపీలో లీటరు మీద 3 రూపాయలు అదనంగా ఉందని చెప్పుకొచ్చారు. పన్నులు ఘనం.. అభివృద్ధి శూన్యం ఇది రాష్ట్ర పరిస్థితి అంటూ విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీ-డీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారపక్షంలో మరో మాట అని ఫైర్ అయ్యారు. గత 10 ఏళ్లుగా రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్పా మరొకటి కాదన్నారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు- విధించారన్నారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి.. రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ- చేశారని ఆరోపించారు. బాబు మొదటి 5 ఏళ్ల పాలనలో సుమారు రూ.20వేల కోట్ల మేర అదనపు పన్నులు వసూళ్లు చేస్తే.. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ బాదుడే బాదుడు అంటూ ఎద్దేవా చేశారు. తీరా అధికారం ఇస్తే ఆయనే బాదుడుకి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఫస్ట్‌మ్యాచ్‌లోనే అదరగొట్టిన విప్రాజ్

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ కుర్రాడు విప్రాజ్ నిగమ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలకమైన మార్‌క్రమ్ వికెట్ తీయడం సహా బ్యాటింగ్‌లోనూ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో దిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. లఖ్?నవూతో ఆడిన మ్యాచ్ దిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ విప్రాజ్‌కు ఐపీఎల్ అరంగేట్రం మ్యాచ్. తొలి గేమ్?లోనే జట్టును ఆదుకొని విజయపథంలో నడిపించాడు. 210 లక్ష్య ఛేదనలో దిల్లీ ఓ దశలో 113 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో 13 ఓవర్‌లో విప్రాజ్ బరిలోకి దిగి కేవలం 15 బంతుల్లోనే 39 పరుగులు బాది లఖ్‌నవూ బౌలర్లను టెన్షన్ పెట్టాడు. రవి బిష్ణోయ్ వంటి అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను సునాయాసంగా ఎదుర్కొని, అతడి ఓవర్లలో బౌండరీలను బాదాడు. ఈ క్రమంలో అశుతోష్‌తో కలిసి కీలకమైన 55 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. యూపీకి చెందిన విప్రాజ్‌ను ఈసారి జరిగిన మెగా వేలంలో దిల్లీ జట్టు రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ యంగ్ ప్లేయర్ 2024 యూపీ టీ20 టోర్నీ సీజన్‌లో మెరుపులు మెరిపించి దిల్లీ ఫ్రాంచైజీని ఆకర్షించాడు. యూపీ ఫాల్కన్స్ తరఫున 12 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు తీశాడు. ఇక దేశవాళీలో 2024-25 సీజన్‌లో తొలిసారి ఉత్తర్?ప్రదేశ్ జట్టు అన్ని ఫార్మాట్లకు ఎంపిక అయ్యాడు. మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, ఐదు లిస్ట్-ఏ గేమ్‌లు, 8 టీ20లు ఆడాడు.బంగాల్?పై ఆడిన రంజీ మ్యాచ్‌లో నిగమ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు కీలక వికెట్లను తీశాడు. వీరిలో అంతర్జాతీయ ఆటగాడు వృద్ధిమాన్ సాహా వికెట్ కూడా ఉంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా కీలకమైన రెండు వికెట్లు కూల్చాడు. మూడు రంజీ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. 2024 కర్నల్ సీకే నాయుడు ట్రోఫీ ఫైనల్‌లో రాణించి అండర్-23 జట్టులో చోటు సంపాదించాడు. 2004లో జన్మించిన విప్రాజ్ తొలుత అండర్-19 వరకు బ్యాటర్‌గానే ఉన్నాడు. ఆ తర్వాత అతడు క్రమంగా లెగ్‌స్పిన్ బౌలింగ్‌లో రాటుదేలాడని టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తెలిపాడు. బంతిపై చాలా కృషి చేసి మంచి టర్నింగ్ సాధించాడని వెల్లడించాడు. బ్యాటింగ్‌లో కూడా విప్రాజ్ భారీ షాట్లు ఆడటానికి ఏమాత్రం వెనుకంజ వేయడని పేర్కొన్నాడు. అతడి హిట్టింగ్ సామర్థ్యం చూసి తనకు ఆశ్చర్యం వేసిందని చెప్పాడు.




# కెప్టెన్ రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా చీవాట్లు!

## గోయెంకాపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపాటు




లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. గతేడాది ఎస్ఆర్‌హెచ్ చేతిలో దారుణ ఓటమి తరువాత కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై కోప్పడిన సంజీవ్.. తాజాగా ఢిల్లీ చేతిలో లక్నో టీమ్ ఓడిపోవడంతో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్‌కు చీవాట్లు పెట్టినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంజీవ్-పంత్ మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), మిచెల్ మార్ష్ (72) రాణించారు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఓ దశలో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి వైపు పయనించింది. అశుతోష్ శర్మ (66 నాటౌట్), విప్రాజ్ నిగమ్ (39) సంచలన బ్యాటింగ్‌తో ఢిల్లీని గెలిపించారు. ముఖ్యంగా అశుతోష్ శర్మ చివరి వరకు క్రీజ్‌లో నిలబడి టీమ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ ప్రదర్శన ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. వేలంలో రూ.27 కోట్లకు దక్కించుకుంది లక్నో. అయితే తొలి మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్.. ఒక పరుగు చేయకుండానే డకౌట్ అయ్యాడు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు.. కీపింగ్‌లో చేసిన తప్పిదాలతో విజయం ఢిల్లీని వరించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన సమయంలో చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. స్ట్రైక్‌లో మోహిత్ శర్మ ఉండగా.. బంతిని స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌కు ఇచ్చాడు. తొలి బంతిని మోహిత్ శర్మ క్రీజ్ దాటి ముందుకు ఆడేందుకు ప్రయత్నించగా.. బాల్ మిస్ అయింది. అయితే పంత్ బంతిని అందుకుని స్టంపింగ్ చేయలేక పోయాడు. ఎల్బీ కోసం రివ్యూ కోరినా.. నాటౌట్‌గా తేలింది. తరువాత బంతికి మోహిత్ శర్మ సింగిల్ తీయగా.. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు పడగొట్టి ఢిల్లీని కష్టాల్లోకి నెట్టిన శార్దుల్ ఠాకూర్‌కు పంత్ రెండు ఓవర్లే ఇవ్వడం విమర్శలకు దారి తీస్తోంది. చివరి రెండు ఓవర్లలో 22 పరుగులు అవసరమైనప్పుడు కూడా శార్దుల్ ఠాకూర్‌ను తీసుకురాలేదు. అనుభవం లేని ప్రిన్స్ యాదవ్‌కు బంతి అప్పగించగా.. 16 పరుగులు సమర్పించుకున్నాడు. చివరి ఓవర్ అయినా శార్దుల్‌తో వేయించుకుండా.. స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌తో వేయించాడు. ఫస్ట్ బాల్‌కే స్టంపింగ్ రూపంలో గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసి.. పరోక్షంగా తన పాత టీమ్ ఢిల్లీ విజయానికి కారణమయ్యాడు.మ్యాచ్ తర్వాత లక్నో యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ ముగ్గురు కలిసి మాట్లాడుకున్నారు. గతేడాది మాజీ కెప్టెన్ కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా మధ్య జరిగిన సంభాషణను గుర్తు చేసింది. అయితే వాళ్లు ఏం మాట్లాడుకున్నారో తెలియదు గానీ.. నెట్టింట మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. 'నా రూ.27 కోట్లు నాకు ఇచ్చేయ్..' అంటూ మీమ్స్ క్రియేట్ చేశారు. సంజీవ్ గోయెంకాపై మరోసారి నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు.




# రాజస్థాన్‌పై ఇసాన్ కిషన్ సెంచరీ

## జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు

పలు కారణాలతో కొన్నాళ్లుగా టీమిండియాకు ఇషాన్ కిషన్ దూరమైన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025లో తన తొలి మ్యాచులోనే సెంచరీతో అదరగొట్టి అందరి దృష్టిలో పడ్డాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ లో కీలక ఆటగాడిగా ఉన్న అతను ఆ జట్టు రిటైన్ చేసుకోకపోవడం వల్ల ఐపీఎల్ మెగా వేలంలోకి వచ్చాడు. వేలంలో ఇసాన్ కిషన్ ను హైదరాబాద్ 11.25కోట్లకు కొనుగోలు చేసింది. ఈ భారీ ధరకు న్యాయం చేస్తూ తొలి మ్యాచులోనే సెంచరీ చేశాడు. ఈ సూపర్ ఇన్నింగ్స్ తో ఇషాన్ ను మళ్లీ టిమిండియాలోకి తీసుకోవాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. టీమిండియా తరపున చివరగా 2023 నవంబర్ లో ఆడిన ఇషాన్ కిషన్ ఆ తర్వాత జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. కొన్నేళ్ల క్రితం వరకు వన్డేలు, టీ20ల్లో భారత జట్టులో కీలకంగా వ్యవహరించాడు. వికెట్ కీపర్ గా, బ్యాటర్ గా రాణించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన అతికొద్ది మంది బ్యాటర్లలో ఇసాన్ కూడా ఒకరు. జాతీయ జట్టుకు ఆడనప్పుడు దేశవాళీలో ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆ మాటలను ఇషాన్ ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించింది. దీంతో 2024లో ఇషాన్ ఐపీఎల్ లో ఆడాడు ఆ తర్వాత వెనక్కి తగ్గిన కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. బుచ్చిబాబు టోర్నీలోనూ రాణించాడు. దీంతో దులీప్ ట్రోఫీలోనూ చోటు దక్కింది. ఇండియా సి తరుపున 126 బంతుల్లో 111 పరుగులు చేసి జాతీయ జట్టులోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సెలక్టర్లకు సందేశం ఇచ్చాడు. తర్వాత రంజీ ట్రోఫీలో ఝార?ండ్ కు కెప్టెన్సీ వహించి సెంచరీతో అదరగొట్టాడు. విజయ్ హాజారే ట్రోఫీలో సెంచరీ చేశాడు. ఇప్పుడు ఐపీఎల్ లోనూ మెరుపు సెంచరీతో అలరించాడు. ఈ మెగా టోర్నీలో మునుముందు ఇదే జోరు కొనసాగిస్తే మళ్లీ ఇషాన్ జాతీయ జట్టులోకి రావడం ఖాయమని క్రీడా పండితులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# ఇంపాక్ట్ ప్లేయర్ తో స్కోరుపై ప్రభావం లేదు

## ఇంపాక్ట్ ప్లేయర్ నియమంపై ఎంఎస్ ధోని

ఐపీఎల్‌లో 5 సార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఎంఎస్ ధోని ఇంపాక్ట్ ప్లేయర్ నియమావళిపై ఆసక్తికరమైన కామెంట్స్ చేశాడు. ఈ రూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పదంగా మారుతోంది. ఇది మ్యాచ్‌లో మజాను తీసుకొస్తుందని కొందరు అభిప్రాయపడుతుంటే... ఇది ఆల్‌రౌండర్లకు నష్టం కలిగిస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు. ధోనీ అభిప్రాయం ప్రకారం, ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా కాదు, ఇదంతా ఆటగాళ్ల మానసిక మార్పే కారణమని అని ధోనీ అన్నాడు. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదని తేల్చి చెప్పాడు. తాను ఇంపాక్ట్ ప్లేయర్ అనే భావన కూడా లేదని వివరించారు. జియో-హాట్‌స్టార్‌లో 'ది ఎంఎస్డీ ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడిన ఎంఎస్ ధోని, "ఇంపాక్ట్ ప్లేయర్ నియమం అమలులోకి వచ్చినప్పుడు, ఆ సమయంలో దాని అవసరం లేదని నేను భావించాను. ఈ నియమం కొన్నిసార్లు మాత్రమే హెల్ప్ అవుతుంది. కానీ ఎక్కువగా అలా జరగదు. నేను ఇప్పటికీ వికెట్ కీపింగ్ చేస్తున్నాను కాబట్టి, నేను ఇంపాక్ట్ ప్లేయర్ కాదు. నేను ఫీల్డింగ్‌లో కూడా ఉండాలి" అని అన్నారు. ఐపీఎల్‌లో ఇప్పుడు పెద్ద స్కోర్లు రావడానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మాత్రమే కారణం దాని ఎంఎస్ ధోని అభిప్రాయపడ్డాడు. ఆయన ఏమన్నారంటే...

'చాలామంది ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఐపీఎల్‌లో పెద్ద స్కోర్లు వస్తున్నాయని భావిస్తున్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, ఆటగాళ్ల మానసిక స్థితి, పరిస్థితుల కారణంగా ఇలా జరుగుతోంది. ఒక అదనపు బ్యాట్స్‌మన్ అంత రన్స్ చేయడు, అదనపు బ్యాట్స్‌మన్ ఉన్నందున జట్లకు కాస్త వెసులుబాటు ఉంటుంది. బ్యాట్స్‌మన్లు ఎక్కువగా ఆడుతున్నారు. వారి ఉండటం వల్ల జట్టు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ' అని అన్నారు.ముంబై ఇండియన్స్‌తో ఉన్న పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన, 'బ్యాట్స్‌మన్‌గా నేను అన్ని జట్లపై రన్స్ చేయాలనుకుంటున్నాను. జట్టుకు నా అవసరం ఎలా ఉందో దాని ప్రకారం నేను బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తాను'అని అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ప్రకారం, కెప్టెన్ ప్లేయింగ్ 11తో పాటు 5 సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లను ఎంచుకుంటాడు. మ్యాచ్ సమయంలో, కెప్టెన్ ప్లేయింగ్ 11 నుంచి ఒక ఆటగాడిని మార్చడానికి సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లలో ఒకరిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. కెప్టెన్ బౌలర్‌ను తీసి బ్యాట్స్‌మన్‌ను, బ్యాట్స్‌మన్‌ను తీసి బౌలర్‌ను కూడా తీసుకురావచ్చు.

# సెంట్రల్ కాంట్రాక్ట్‌లో రోహిత్, విరాట్‌కు డిమోషన్




## త్వరలో బీసీసీఐ వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లు

దేశవాళీ క్రికెట్ ఆడనందున టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్?ను బీసీసీఐ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అయితే ఇటీవల కాలంలో శ్రేయస్ దేశీయ టోర్నీలు, అంతర్జాతీయ క్రికెట్?లో అదరగొడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 రన్స్ బాది భారత్ తరఫున ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. ఈ క్రమంలో శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్ట్?ను బీసీసీఐ మళ్లీ పునరుద్ధరించనున్నట్లు తెలుస్తోంది. ఏ ఆటగాడు అయినా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రావాలంటే ఒక నిర్దిష్ట క్యాలెండర్ ఇయర్?లో మూడు టెస్టులు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడాలి. శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్ లో 11 మ్యాచ్?లు ఆడాడు. కాబట్టి సెంట్రల్ కాంట్రాక్ట్?లో అతడ్ని తీసుకోవచ్చని తెలుస్తోంది. అయితే టీమ్?ఇండియా హెడ్ కోచ్ గంభీర్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వంటివారు అంగీకారం తెలిపితేనే శ్రేయస్?కు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉంది.భారత మహిళల జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్?లను బీసీసీఐ సోమవారం ప్రకటించింది. మరికొద్ది రోజుల్లో టీమ్ ఇండియా పురుషుల జట్టు కేంద్ర కాంట్రాక్ట్?ను ప్రకటించే అవకాశం ఉంది. ఏ కేటగిరీలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజా అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పేశారు. దీంతో వారి సెంట్రల్ కాంటాక్ట్ కేటగిరీ కేటాయింపులపై బీసీసీఐ సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రాను %ూ%ం కేటగిరీలో కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఏ కేటగిరీలో ఉన్న అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్ బై చెప్పేశాడు. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. అలాగే టీమ్?ఇండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ వన్డే, టీ20ల్లో రెగ్యులర్ ప్లేయర్?గా ఉన్నాడు. ఇప్పటివరకు 14 టెస్టులు కూడా ఆడాడు. అన్ని ఫార్మాట్లలోనూ బ్యాట్, బాల్?తో ఫర్వాలేదనిపిస్తున్నాడు. ఈ క్రమంలో అక్షర్ పటేల్?ను బీ కేటగిరీ నుంచి ఏకి ప్రమోట్ చేసే అవకాశం ఉంది. యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తన గ్రేడ్ బీ కాంట్రాక్ట్ నుంచి పదోన్నతి పొందుతాడా లేదా చూడాలి. ఈ క్యాలెండర్ ఇయర్?లో 7 టెస్టులు ఆడిన పేసర్ ఆకాశ్ దీప్, 3 మ్యాచ్?లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్?ను గ్రూప్ సీలో చేర్చే అవకాశం ఉంది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో రాణించిన నితీశ్ కుమార్ రెడ్డి కూడా ఈ సారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు అవకాశం ఉంది. శార్దుల్ ఠాకూర్, రుతురాజ్ గైక్వాడ్ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. కానీ ఈ ఏడాది వారు సెంట్రల్ కాంట్రాక్ట్ పొందేందుకు కనీస మ్యాచ్?లను ఆడలేదు. దీంతో వారికి ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్?లు దక్కుతాయా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.



# నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్

## వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.



# మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొదటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.



# హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక



తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# పవన్‌కళ్యాణ్ గురువు హుస్సేనీ మృతి

## పవన్‌కళ్యాణ్‌తోపాటు పలువురి సంతాపం

ప్రముఖ కోలీవుడ్ నటుడు, పవన్ కళ్యాణ్ గురువు షిహాన్ హుస్సేనీ(60) కన్నుమూశారు. కొన్నిరోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతని మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ప్రముఖ మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుస్సైనీ గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. నేను ఆయన వద్ద కరాటే శిక్షణ పొందాను. మార్షల్ ఆర్ట్స్ గురు హుస్సైనీ అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల కిందటే తెలిసింది. వారి ఆరోగ్యం గురించి చెన్నైలోని నా మిత్రుల ద్వారా వాకబు చేసి, విదేశాలకు పంపించి మెరుగైన వైద్యం చేయించాల్సి ఉంటే అందుకు తగిన ఏర్పాట్లు చేస్తానని తెలిపాను. అలాగే ఈనెల 29వ తేదీన చెన్నై వెళ్ళి హుస్సైనీ గారిని పరామర్శించాలని నిర్ణయించుకొన్నాను. ఇంతలో దుర్వార్త వినాల్సి రావడం అత్యంత బాధాకరం. హుస్సైనీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. చెన్నైలో హుస్సైనీ కరాటేను చాలా కఠినమైన నియమ నిబంధనలతో నేర్పేవారు. ఆయన చెప్పినవి కచ్చితంగా పాటించేవాడిని, తొలుత ఆయన కరాటే నేర్పేందుకు ఒప్పుకోలేదు. ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం లేదు, కుదరదు అన్నారు. ఎంతో బతిమాలితే ఒప్పుకొన్నారు. తెల్లవారుజామునే వెళ్ళి సాయంత్రం వరకూ ఆయన దగ్గర ఉంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ శిక్షణ పొందాను. తమ్ముడు చిత్రంలో కథానాయక పాత్ర కిక్ బాక్సింగ్ నేర్చుకొనేందుకు కఠోర సాదన చేసే సన్నివేశాలకు నాటి నా శిక్షణ అనుభవాలు దోహదం చేశాయి. హుస్సైనీ గారి శిక్షణలో సుమారు మూడు వేల మంది బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరారు. హుస్సైనీ గారు తమిళనాడులో ఆర్చరీ క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేశారు. హుస్సైనీ గారి కుటుంబానికి నా ప్రగాడ సానుభూతి తెలియచేస్తున్నాను. అంటూ పవన్ రాసుకోచ్చాడు.



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటో లను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దు గుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# పండండి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్



బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్దం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.

# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై పలువురి ఆగ్రహం

యంగ్ హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాబిన్ హుడ్. వెంకీ కుడుములు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ వార్నర్ పై చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్‌ను ఉద్దేశించి, "రేయ్ డేవిడ్, వచ్చి క్రికెట్ ఆడవయ్యా అంటే పుష్ప డైలాగులు వేస్తావా, దొంగ ములిలి కొడకా, నువ్వు మామూలోడివి కాదు రోయ్ వార్నరూ" అంటూ సరదాగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో వార్నర్ అభిమానులు తీవ్రంగా స్పందించారు. కొందరు ఈ వ్యాఖ్యలను హాస్యంగా తీసుకోగా, మరికొందరు రాజేంద్ర ప్రసాద్ మాటలను అనుచితంగా భావించి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టార్ క్రికెటర్ ను ఇలా అవమానించడం కరెక్ట్ కాదు అంటూ ఫైర్ అవుతున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685